




# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 31 మే 2025






## 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



- జిల్లాలో 2,27,786 పెన్షనర్లకు రూ. 98.11 కోట్లు విడుదల
- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ


2


### కళాత్మక సౌందర్యం..

# యోగానందం

- కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉంది
- అన్ని వర్గాలకు యోగాను చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలి
- బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా ఆర్టిస్ట్ థీమ్ యోగా
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 30, మేజర్ న్యూస్ :** కళాకారులు సాంస్కృతిక వాస్తు శిల్పులు.. కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉందని, వారి కళా ప్రదర్శనలు సమాజాన్ని మెరుగైన మార్గంలో అడుగులు వేయిస్తాయని, 2

### గుడివాడలో 5000 మందితో..

## 'యోగా' జయప్రదం చేద్దాం

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జూన్ 2న గుడివాడలో 5వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించనున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు 2లో..



### శ్రీ తిరుపతమ్మ అమ్మవారి..

# భక్తులపై దౌర్జన్యం

- మితిమీరిన దేవాలయ సెల్‌ఫోన్ కౌంటర్ నిర్వాహకుల తీరు
- ఏ దేవాలయంలో లేనటువంటి ఈ విష సంస్కృతి ఈ దేవాలయంలో ఎందుకు ?
- భక్తులపై చేయి చేసుకునే అధికారం వీరికి ఎవరిచ్చారు?
- నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న అధికారులు
- సెల్‌ఫోన్ కౌంటర్ నిర్వహకులపై ఈవో చర్యలు తీసుకోవాలి


వివరాలు 2లో


## అంకురార్పణతో ప్రారంభమైన పెద్ద రామాలయం దేవాలయ పునః ప్రతిష్ట ఏర్పాట్లు




వివరాలు 5లో

(మొదటిపేజీ తరువాయి)



### గుడివాడలో 5000 మందితో..

## 'యోగా' జయప్రదం చేద్దాం

చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గుడివాడలో యోగా కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 2వ తేదీన గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడివాడ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ఇరువురు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ప్రజా సమీకరణ బాధ్యతలను డ్వామా, డిఆర్డిఏ, మెప్మా, రవాణా అధికారులకు అప్పజెప్పుతూ ఆ రోజున యోగా కార్యక్రమంలో పాల్గొనేవారు సౌకర్యవంతమైన దుస్తులలో పాల్గొనే విధంగా వారికే అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేసి వచ్చిన ప్రజలకు ఎలాంటి సౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, గుడివాడ ఆర్డిఓ జీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ రావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పర్యాటక శాఖ జిల్లా అధికారి రామ లక్ష్మణరావు, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, డిసిఓ చంద్రశేఖర్, ఆర్టీవో శ్రీనివాసరావు, ఆయుష్ శాఖ అధికారులు, పలువురు ఎంపీడీవోలు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**- జిల్లాలో 2,27,786 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల**

**- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 30, మేజర్ న్యూస్ :** జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని.. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మే 31న చేపట్టే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# కళాత్మక సౌందర్యం.. యోగానందం





(మొదటిపేజీ తరువాయి)

సంపూర్ణ ఆరోగ్యానికి సోపానమైన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన ఆర్టిస్ట్ థీమ్ యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని నాట్యాచార్యులు, కళాకారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా శుక్రవారం కళాకారులతో నిర్వహించిన యోగా అభ్యసన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి సర్వ రోగ నివారిణి అయిన యోగాను రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి చేరువచేసేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### 45 నిమిషాల సరళ యోగా సర్వరోగ నివారిణి

కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల సరళ యోగా కామన్ యోగా ప్రోటోకాల్ ద్వారా సమాజంలోని ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డుకు యోగా స్ట్రీట్‌గా నామకరణం చేసి ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. థీమ్ యోగాలో భాగంగా ఈ నెల 31వ తేదీన అన్నదాతలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఘంటసాల వెంకటేశ్వ రరావు సంగీత కళాశాల ప్రిన్సిపల్ నరసమ్మ, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షు డు గోళ్ల నారాయణరావు, ప్రముఖ నాట్యాచార్యులు కళారత్న భాగవతుల వెంకట రామశర్మ, కళాక్షేత్ర నృత్య అకాడమీ హవీష చౌదరి, భక్తనారద గానసభ అధ్యక్షులు కళారత్న డా. ఆకురాతి కోదండరామయ్య, వివిధ కళా సంస్థల ప్రతినిధులు మల్లాది స్వాతి, రఘువేదం కిషోర్, అంబేద్కర్ సాంస్కృతిక సేవా సంఘం ప్రతినిధి జోషి, రుగ్వేదం సిస్టర్స్ గాయకులు పద్మశ్రీ, కృష్ణశ్రీ, లిటరరీ కల్చరల్ సర్వీస్ ప్రతినిధి బి.ఆంజనేయరాజు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, పలువురు కళాకారులు, నాట్యాచార్యులు, గాయకులు పాల్గొన్నారు.







# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులపై దాష్టికం





**పెనుగంచిప్రోలు, మే 31, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పేరెన్నిక గన్న దేవాలయంగా, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి తర్వాత మరో ఎక్కువ మంది భక్తులు వచ్చే దేవాలయం పెనుగంచిపోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం అని చెప్పవచ్చును. ఈ దేవాలయానికి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి అనేక జిల్లాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తుంటారు. అమ్మవారిని మొక్కుకొని వారి కోరిన కోరికల తర్వాత మరల మొక్కుబడులు అమ్మవారికి తీర్చడం ఇక్కడ ఆనవాయితీ. అమ్మవారి జాతరగా ఇక్కడ పాలు పొంగళ్ళు, జంతు బలి,తదుపరి కార్యక్రమాలు ఉంటాయి. పాల పొంగళ్ళు అనంతరం ఆ బోనాలు తీసుకొని అమ్మవారి యొక్క దేవాలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పిస్తుంటారు.అదే కోవలో అమ్మవారి దేవాలయం దగ్గరికి రాగానే నెత్తిన అమ్మవారి బోనం అక్కడికి రాగానే కళ్ళు మూసుకుని అమ్మవారిని కావలసిన కోరికలు కోరుకోవటం భక్తుల ఆనవాయితీ. అదే సమయంలో సెల్ఫోన్ కౌంటర్ నిర్వహకులు సెల్ఫోన్ ఉందా అంటూ చేయి ఎదురు రొమ్ములపై వేయటం ఎంత దౌర్భాగ్యం ఆలోచించండి. వేరే వారి చేయి తెలియకుండా ఒంటి మీద పడితే ఎలా ఉంటుందో మనందరికీ తెలిసిన విషయమే. సెల్ ఫోను లేదు అని చెప్పిన వారిని నానా ఇబ్బందులు పెడుతున్నటువంటి ఈ సెల్ ఫోను సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, కనీసం వారి వద్ద ఐడి కార్డులు కూడా లేవని పెద్దల్ని గౌరవించే సంస్కృతిలో వారు లేరని భక్తులు వివిధ ధార్మిక సంస్థలు ప్రజలు కోరుతున్నారు. వెంటనే ఆలయ ఈవో పర్యవేక్షణ జరిపి సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అటు నలుగురు, ఇటు నలుగురు నిలబడి భక్తులను జేబు దొంగలలా, దారిదోపిడిదారుల లా ఆపి చెక్ చేయటం చాలా అమానుషం. ఈ విష సంస్కృతిని వెంటనే తొలగించాలని భక్తులు కోరుతున్నారు. పిల్లవాడు తప్పిపోయాడు ఫోను దగ్గర కావాలని ఆ మహిళలు వారి పురుషులు చేసినటువంటి అరణ్య రోదన చివరికి బుట్ట దాకలే... పట్టించుకున్న దాఖలాలే లేవు. మీ పైన మేము ఫిర్యాదు చేస్తామంటే ఫోటోలు తీసుకోండి, వీడియోలు తీసుకోండి, మా పేర్లు కూడా రాసుకోండి, అని వ్యంగ్యంగా విమర్శనాత్మకంగా అక్కడ సిబ్బంది మాట్లాడటం చాలా ఆశ్చర్యమేసింది. కనీసం పాత్రికేయులు అని చెప్పినా కూడా అమర్యాదగా అనేకమంది పాత్రికేయులను మాట్లాడటం జరుగుతుంది సిబ్బంది.. ఇంత జరిగిన ఈ విష సంస్కృతి పైఆలయ ఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దామంటున్న భక్తులు వివిధ ధార్మిక సంస్థలు...

# సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ 'షైన్స్' ని విడుదల చేసిన ఐటీసీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్ ( వెన్న) కుకీని విడుదల చేసింది. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోంది. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుంది. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీ ని విడుదల చేసింది, ఇది దాని తాజా ఆవిష్కరణ గురించి వెల్లడిస్తుంది. రుచి, ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలోనోరూరించే వెన్న నింపబడింది, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్నతమైన, సంతృప్తికరమైన రుచిని అందిస్తుంది. దీనిలోని కరకరలాడే ఎనిమిది పొరలు ఒక ప్రత్యేకమైన, నోటిలో కరిగిపోయే అనుభవాన్ని సృష్టిస్తాయి, అసమానమైన ట్రీట్‌గా మారుస్తాయి. రోజువారీ స్నాక్స్ అనుభవాన్ని షైన్స్ మెరుగుపరుస్తుంది, ఇది పగటిపూట తినడానికి, టీ-టైమ్ క్షణాలను ఆస్వాదించటానికి సరైన అనుబంధంగా మారుస్తుంది.

మామ్స్ మ్యాజిక్ ఒక టీవీసీని విడుదల చేసింది, ఇది తన బిడ్డ ఎదుగుదలలో ఒక తల్లి యొక్క తిరుగులేని మద్దతు యొక్క సారాంశాన్ని అందంగా ఒడిసిపడుతుంది. ఈ చిత్రంలో, నదియా మొయిదు ఒక తల్లి పాత్రను పోషించారు. ఆమె క్రంచీ బటర్ కుకీపై సున్నితమైన చక్కెర గ్లేజింగ్‌ను వర్తింపజేయడం వల్ల దానిలోని మెరుపు ఎలా బయటపడుతుందో అందముగా తెలియజేస్తారు. అదేవిధంగా, చెస్లో చెస్ శిక్షణ పొందాలనే తన కుమార్తె కలను నెరవేర్చడానికి మద్దతు ఇవ్వడం, దానికోసం తమ మామగారిని సున్నితంగా ఒప్పించడం, తద్వారా ఆమె తన బిడ్డ సామర్థ్యాన్ని వెలికి తీసుకురావటానికి కృషి చేయటం దీనిలో కనిపిస్తుంది. తమ పిల్లలలోని ఉత్తమతను బయటకు తీసుకురావడానికి అదనపు కృషి చేసే తల్లులకు ఈ టీవీసీ ఒక నివాళి అని ఈ ఆవిష్కరణ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ తెలిపారు.

# యువ అథ్లెట్లను ప్రోత్సహించడానికి డాబర్ గ్లూకోజ్ 'ఎనర్జైజ్ ఇండియా'

**విజయవాడ మేజర్ న్యూస్ :** హౌస్ ఆఫ్ డాబర్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ ఎనర్జీ డ్రింక్ అయిన డాబర్ గ్లూకోజ్, యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి, భారతదేశం అంతటా ఉన్న ప్రధాన క్రీడా అకాడమీలలోని యువ అథ్లెట్లలో శక్తి, స్టామినా యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి 'ఎనర్జైజ్ ఇండియా' అనే మెగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రచారంలో భాగంగా, డాబర్ గ్లూకోజ్ విజయవాడలోని ఐజీఎంసి బాక్సింగ్ అకాడమీలో శక్తి, స్టామినా నిర్వహణపై ప్రత్యేక అవగాహన సెషన్‌ను నిర్వహించింది. విజయవాడలోని అకాడమీలో, ఈ రంగంలో ప్రఖ్యాత వైద్యుడు, కోచ్‌లు, డాబర్ ఇండియా నుండి పి. ఇసాక్, బి. రాజా రమేష్, దినేష్ కుమార్ ఉన్నారు. ఈ సెషన్ అథ్లెట్లు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి, వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయపడటానికి విలువైన అంతర్దృష్టులు, వ్యూహాలను అందించింది. ఈ అకాడమీకి చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లు సుతాన్వి, సుబ్రత, సూర్య ప్రణవ్‌లను కూడా డాబర్ సత్కరించింది. "యువ అథ్లెట్లలో శక్తి, సత్తువ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, వారి సంబంధిత క్రీడలలో రాణించడానికి అవసరమైన శక్తిని అందించడానికి మా 'ఎనర్జైజ్ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది. ఒక బ్రాండ్‌గా, డాబర్ గ్లూకోజ్ అథ్లెట్లు, క్రీడా ఔత్సాహికులు, చురుకైన జీవనశైలిని నడిపించే వ్యక్తులకు సరిగ్గా సరిపోతుంది. శారీరక కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులకు అవసరమైన తక్షణ శక్తిని అందించడానికి ఈ ఉత్పత్తి రూపొందించబడింది," అని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-హెల్త్ సప్లిమెంట్స్ అమిత్ గార్గ్ అన్నారు. స్పోర్ట్స్ పర్సన్, పి. ఇసాక్ కోచ్ నిర్వహించిన ఎనర్జీ సెషన్‌లు సరైన పనితీరును నిర్ధారించడానికి సరైన పోషకాహారం, హైడ్రేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి యువ అథ్లెట్లకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించాయి. ఈ సెషన్‌లో ఏ అథ్లెట్‌కైనా కీలకమైన స్టామినా, ఓర్పును మెరుగుపరచడానికి చిట్కాలు, పద్ధతులు కూడా ఉన్నాయి. "మా యువతలో ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడానికి డాబర్ గ్లూకోజ్ ఎల్లప్పుడూ




కట్టుబడి ఉంది. యువ అథ్లెట్లతో ఈ భాగస్వామ్యం ఈ లక్ష్యాన్ని సాధించడానికి మరో అడుగు ముందుకు వేస్తుంది. దాని రిఫ్రెష్ రుచి, తక్షణ శక్తి బూస్ట్‌తో, యువ అథ్లెట్లు శక్తివంతంగా ఉండటానికి, వారి ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి డాబర్ గ్లూకోజ్ సరైన ఎంపిక" అని గార్గ్ జోడించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం ఎన్డీబీ, ఏఐఐబి, సొసైటీ జనరల్ నుండి యుఎస్ 132 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పొందిన ఎస్ఏఈఎల్

SAEL
SUSTAINABLE & AFFORDABLE ENERGY FOR LIFE

**అమరావతి, మే 30, మేజర్ న్యూస్ :** క్లీన్ ఎనర్జీ కంపెనీ అయిన ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, ఎస్ఏఈఎల్ సోలార్ ఎంహెచ్‌పి1 ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం మూడు ప్రపంచ ఆర్థిక సంస్థలు – ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్,, సొసైటీ జనరల్ నుండి మొత్తం యుఎస్ 132 మిలియన్ డాలర్ల రుణ ఆర్థికం మొత్తం పొందింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీ వేలం ద్వారా ఇవ్వబడిన ఈ ప్రాజెక్టుకు ప్రతి సంస్థ యుఎస్ 44 మిలియన్ డాలర్ల ఋణ నిధులను కేటాయించింది. ఈ పెట్టుబడిని భారతదేశం యొక్క పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు, ఆంధ్రప్రదేశ్‌లో క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనుగుణంగా ప్రాజెక్ట్ అమలు, కార్యాచరణకు ఉపయోగించబడుతుంది. దీనిపై ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సీఈఓ లక్షిత్ అవ్లా మాట్లాడుతూ, "భారతదేశం, అతి తక్కువ కార్బన్ భవిష్యత్తుకు మారడానికి దోహదపడే పర్యావరణ అనుకూల స్వచ్ఛ ఇంధన పరిష్కారాలను అందించడానికి మేము మా ప్రయత్నాలను కొనసాగిస్తున్నందున ఈ నిధులు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్‌కు ఒక ప్రధాన అభివృద్ధిని సూచిస్తాయి. ఈ సంస్థల నుండి పొందిన మద్దతు ఇంధన మౌలిక సదుపాయాలను కల్పించటానికి మా సాంకేతిక నైపుణ్యం, ఆర్థిక విశ్వసనీయతపై విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సౌర ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్‌లో క్లీన్ ఎనర్జీ పరివర్తన, ఆర్థిక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే రాష్ట్ర లక్ష్యంతో మేము సమన్వయం చేసుకున్నాము" అని అన్నారు. "ఎస్ఏఈఎల్ సౌర ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడం ద్వారా, కమ్యూనిటీలకు, విస్తృత ఇంధన పర్యావరణ వ్యవస్థకు విలువను సృష్టించే పరిష్కారాలను ప్రారంభించడానికి సొసైటీ జనరల్ కట్టుబడి ఉంది, భారతదేశ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి స్వీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది" అని సొసైటీ జనరల్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కటన్ హిరాచంద్ అన్నారు. భారతదేశం అంతటా సౌర, వ్యవసాయ వ్యర్థాల నుండి విద్యుత్ ప్రాజెక్టులకు ఎస్ఏఈఎల్ యొక్క వ్యాపారం విస్తరించి ఉంది. ఇది భారతదేశం అంతటా కార్యాచరణ, అభివృద్ధి చెందని ఆస్తులతో సహ 6.5 ప్లస్ జీడబ్ల్యు సోలార్ ఐపీపీ ప్రాజెక్టుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. ఈ కంపెనీ మొత్తం 3.5జీడబ్ల్యు సామర్థ్యం గల సోలార్ మాడ్యూల్ తయారీ సౌకర్యాలను నిర్వహిస్తోంది, టాప్ కాన్ సాంకేతికతను ఉపయోగించి, దాని వర్టికల్ ఇంటిగ్రేషన్ మరింత మెరుగుపరుస్తుంది. వ్యవసాయ వ్యర్థాల నుండి విద్యుత్ వ్యాపారాన్ని కూడా ఎస్ఏఈఎల్ నిర్వహిస్తోంది, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలో కాలుష్యాన్ని ఎదుర్కోవడంలో సహాయపడే లక్ష్యంతో 11 ప్లాంట్ల ద్వారా ఏటా దాదాపు 2 మిలియన్ టన్నుల వ్యవసాయ అవశేషాలను ప్రాసెస్ చేస్తోంది. ఎస్ఏఈఎల్ అనేది ఇన్-హౌస్ ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ&ఎం), తయారీ సామర్థ్యాలతో కూడిన సమగ్ర పునరుత్పాదక ఇంధన సంస్థ.

## బకార్డి లెగసీకి వరల్డ్ విస్కీస్ గోల్డ్ అవార్డ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** బకార్డి యొక్క మొట్టమొదటి మేడ్-ఇన్-ఇండియా ప్రీమియం విస్కీ అయిన లెగసి, ప్రతిష్ఠాత్మక వరల్డ్ విస్కీస్ అవార్డ్స్ 2025లో బ్లెండెడ్ విస్కీ విభాగంలో గోల్డ్‌ని అందుకుంది. ఈ గుర్తింపుతో, ప్రపంచ గుర్తింపును పొందిన భారతదేశం యొక్క సరికొత్త ప్రీమియం వ్యక్తీకరణగా లెగసి మారింది. సొగసైన, సమకాలీనమైన, నైపుణ్యంతో రూపొందించబడిన లెగసి కేవలం ఒక కొత్త విస్కీ కాదు.. ఇది ఆధునిక భారతీయ అధునాతనత, ప్రపంచ ఆకాంక్షను ప్రతిబింబించే జీవనశైలి ప్రకటనగా నిలిచింది. భారతదేశంలో రాజీలేని నాణ్యతతో రూపొందించబడిన లెగసి, భారతీయ, స్కాటిష్ మాల్ట్‌ల యొక్క విలక్షణమైన మిశ్రమం. ఈ అవార్డులు లెగసిని ప్రపంచ పటంలో ఉంచడమే కాకుండా, ప్రీమియం విస్కీ తయారీ ప్రపంచంలో బకార్డి యొక్క ప్రభావాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి.

## జూన్ 4 వరకు అమేజాన్ ఫ్యాషన్ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ 16వ ఎడిషన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ 16వ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్(డబ్ల్యుఆర్ఎస్)ను మే 30 నుండి జూన్ 4 వరకు నిర్వహిస్తున్నామని అమేజాన్ ఫ్యాషన్ ప్రకటించింది. తమ అత్యంత విస్తారమైన బ్రాండ్ పోర్ట్ ఫోలియో నాలుగు లక్షలు పైగా స్టైల్స్‌తో, ఇప్పుడు 20 పైగా బ్రాండ్స్ నుండి వ్యూహాత్మకమైన కొత్త చేరికలతో, కారల్టేన్, గ్యాప్, వైల్డ్ క్రాఫ్ట్ ఇంకా ఎన్నో బ్రాండ్స్ సహా తమ కలెక్షన్స్, ప్రత్యేకమైన కొత్త ప్రీమియం వేదిక ద ప్రీమియం ఎడిట్ తో పాటు రీబ్రాండ్ చేయబడిన జెన్ జెడ్ వేదిక సెర్వ్స్‌ను కూడా కలిగి ఉంది. ప్రీమియం ఫ్యాషన్ పట్ల ఆసక్తి చూపించే వారు గెస్, అర్మాని ఎక్స్ ఛేంజ్, కాల్విన్ క్లీన్, లకోస్ట్, అలెగ్జాండర్ క్రిస్టీ, మైఖేల్ కోర్స్, మోకోబార, టమ్మీ హిల్ ఫిగర్, లూయిస్ ఫిలిప్పీ, ఫాసిల్, ఇంకా ఎన్నో వాటి నుండి, ట్రెండ్ పట్ల చైతన్యం కలిగిన వినియోగదారులు కొత్తగా విడుదలైన అమెరికన్ క్లాసిక్ బ్రాండ్ గ్యాప్ ను కనీసం 30 శాతం తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్ కరాట్ లేన్ ఉత్తమమైన జ్యువలరీని కూడా పరిచయం చేసి, అమేజాన్ వారి ప్రసిద్ధిచెందిన సౌకర్యంతో నమ్మకమైన కళా పనితనంతో కస్టమర్లకు కేటాయిస్తోంది.

## అమేజాన్ బజార్ ప్రయాణ అవసరాలతో స్మార్ట్ ట్రావెల్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** రూ.99కి ప్రారంభంతో అమేజాన్ బజార్ ప్రయాణ అవసరాలతో స్మార్ట్ ట్రావెల్ ప్రారంభం రూ. 150 వరకు క్యాష్ బాక్ ఆనందించండి. సండే బజార్ లో 80 శాతం వరకు ఆదా చేయండి. ఉచిత డెలివరీ, ఐదు రోజుల ఇబ్బంది లేని రిటర్న్స్ పొందండి. ఈ వేసవి, ఎక్కువ ఖర్చు చేయడం కాదు.. ఎక్కువ అనుభవించడం గురించి.. తక్షణమే బీచ్ లకు పరుగులు తీయడం నుండి నును లేత ఎండలో ట్రెక్కింగ్ చేయడం వరకు ప్రయాణికులు భారీ బ్యాగ్ లతో ప్రయాణాలకు సిద్ధంగా ఉన్నారు. లీక్ ప్రూఫ్ బాటిల్స్, ఇన్ ఫ్లేటబుల్ నెక్ పిల్లోస్, తెలివైన ప్రయాణ వ్యూహాలు వరకు గొప్ప డీల్స్ ను అమేజాన్ బజార్ అందచేస్తోంది. రూ. 599 లోపు వావ్ అద్భుతమైన ఉత్పత్తుల కోసం భారతదేశం ఎంచుకునే వేదిక అమేజాన్ బజార్ పై అత్యంత సరసమైన ఎంపికను తనిఖీ చేయండి. మరి మీరు మీ తరువాతి వెకేషన్ కోసం ప్రణాళిక చేస్తే, అమేజాన్ బజార్ మీరు కోరుకున్న అన్నింటినీ అందిస్తుంది.

## చనిపోయిన గాజుల లక్ష్మికి ప్రమాద బీమా చెల్లించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనిలో పనిచేస్తూ పని ప్రదేశంలో చనిపోయిన గాజుల లక్ష్మి కి ప్రమాద భీమా చెల్లించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్. మండల పరిధిలోని మోదుమూడి గ్రామానికి చెందిన గాజుల లక్ష్మి గురువారం ఉదయం ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి అస్వస్థతకు గురై చిన్న వయస్సులో చనిపోవడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెడికల్ కిట్లు షామియానా మంచినీరు ప్రతిరోజు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. చనిపోయిన గాజుల లక్ష్మి కుటుంబానికి ప్రమాద భీమా కింద ప్రభుత్వం సహాయం ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. గాజుల లక్ష్మి మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా తరపున సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే యోగా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, ఆ దిశగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలో ఉందని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయమే యోగాతో మన దైనందిన కార్యక్రమాలను సజావుగా చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కేవలం ప్రభుత్వం చెప్పిందని వచ్చే జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవం రోజుతో ముగించకుండా ఆ తర్వాత కూడా యోగ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. గ్రామాలు, మండలాల్లో ఆమేరకు యోగా ట్రైనర్ల ద్వారా నిరంతరం యోగా శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు సంబంధిత అధికారులు చేపట్టాలన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో పేర్ల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాధారణ యాప్ తో పాటు వాట్స్ అప్ ద్వారా కూడా ఎలాంటి సమస్యలు లేకుండా పేర్ల నమోదు కార్యక్రమం చేపట్టేందుకు అవకాశం లభించిందన్నారు. జిల్లాలో 17.39 లక్షల మంది ఉండగా ఇందులో ఇప్పటివరకు 7.59 లక్షల మంది సర్వే పూర్తి అయిందన్నారు. అందులో 3.38 లక్షల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. జిల్లాలో 5000 మంది దాకా గ్రామాల స్థాయిలో ట్రైనర్లు నమోదు అయ్యారన్నారు. ఆ ట్రైనర్లు అందరూ యోగ కార్యక్రమాల్లో శిక్షణ పొందేందుకు ముందుకు వచ్చేలా చొరవ చూపాలన్నారు. గ్రామస్థాయిలో యోగ పోటీలు ఈరోజుతో పూర్తవుతున్నాయని సంబంధించిన డేటా వివరాలు చాలా ముఖ్యమని వాటిని సరిగా అప్లోడ్ చేయుట లేదని వాటిని వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఆ తదుపరి రెండు రోజులపాటు మండల స్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయన్నారు. ఆ పోటీలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు అందరూ సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటరావు, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ చిన్నోడు, మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు గుడివాడ మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు,వెంకటేశ్వరరావు, మనోహర్, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమారు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, డి సి ఓ చంద్రశేఖర్, మత్స్యశాఖ జేడీ నాగరాజు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో పోయిన పర్సు దొరికింది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విజయవాడ నుండి అవనిగడ్డ వస్తున్న బస్సు నెంబర్ ఏపీ జీరో త్రీ జెడ్ 55 01లో అవనిగడ్డ కు చెందిన ఉడత వెంకట రమణమ్మ శుక్రవారం బస్సులో ప్రయాణం చేసి అవనిగడ్డ బస్టాండ్ లో బస్సు దిగి ఇంటికి వెళ్లి తమ వద్ద ఉండవలసిన కవర్ బస్సులో మర్చిపోయినట్లుగా గుర్తించింది. వెంటనే ఆమె మనవడు ను డిపోకు పంపి ఎంక్వైరీ చేయగా సమయంలో సదరు బస్సు గ్యారేజ్‌లో శుభ్రం చేస్తుండగా చెక్ చేసినప్పుడు బస్సులో వెనక సీటు వద్ద ప్లాస్టిక్ కవర్ కనిపించడం అందులో ఒక పరుసు దానిలో సుమారు రెండు సవరణ బంగారపు నానుతాడు 890 రూపాయల నగదు ఉండడంతో మనవడు కు విషయం తెలపగా బస్సు సిబ్బందితో మాట్లాడి టికెట్టు సరిచూసుకొని ఆ వస్తువులు వెంకటరమణ వే అన్నట్లుగా గుర్తించి పోగొట్టుకున్న పర్సును డిపో మేనేజర్ కే హనుమంతరావు చేతుల మీదుగా సిబ్బంది సమక్షంలో అందజేశారు ఈ సందర్భంగా వెంకట రమణమ్మ ఆనందం వ్యక్తపరుస్తూ ఆర్టీసీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి రాఘవయ్య ఆర్టీసీ డిపో సెక్యూరిటీ హెడ్ గార్డు రాఘవయ్య బి వెంకటేశ్వర వాళ్ళతో పాటు పలువురు పాల్గొన్నారు,

## ఎన్టీఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతిప్పించండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక వంతెన సెంటర్ లోని వెంకటరమణ ఫిల్లింగ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఖాళీ ప్రదేశంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి కోరుతూ అర్జీని శుక్రవారం తాసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు మండల టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలవర్తి ఆది మాదివాద రాము అడపా వెంకటేశ్వరరావు. కౌతువరపు వెంకటేశ్వరరావు. ప్రభాకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణంలో పురోగతి త్వరితగతిన సాధించాలి...




### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణంలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని, బాధ్యులైన వారిని సస్పెండ్ చేయక తప్పదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం చాలా వెనుకబడి ఉందన్నారు. గత 15 రోజులు కిందట నుండి గృహ నిర్మాణంలో చాలా మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదన్నారు. ఈనెల 13వ తేదీన సమీక్షించినప్పుడు 910 గృహాలను పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేవలం 412 గృహాలు మాత్రమే పూర్తి చేశారన్నారు. మచిలీపట్నం పట్టణం, అవనిగడ్డ కోడూరు గన్నవరం చల్లపల్లి పెదపారుపూడి కృత్తివెన్ను మోపిదేవి గుడివాడ నాగాయలంకమండలాలు పురోగతిలో చాలా వెనుకబడ్డాయన్నారు. ఇళ్ల నిర్మాణం వచ్చే సమావేశం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి కావాలన్నారు. వచ్చే సమావేశం జూన్ నెల 13వ తేదీన నిర్వహిస్తామని ఆ తేదీ నాటికి పనితీరు మార్చుకోక నిర్లక్ష్యంగా ఉంటూ సరైన పురోగతి చూపకపోతే క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు బాధ్యులైన వారిని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో సహ అందరిని సస్పెండ్ చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణంలో గ్రామ వార్డు సచివాలయాల వసతుల కార్యదర్శుల సేవలను వినియోగించుకోవాలని ఉన్నతాధికారి నుండి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. మార్చి 31వ తేదీతో గృహ నిర్మాణం గడువు పూర్తి అయినప్పటికీ భారత ప్రభుత్వం నుండి మరల పొడిగింపు ఉత్తర్వులు వచ్చాయి కాబట్టి ప్రస్తుతం గృహ నిర్మాణం జరుగుతోందని ఆ విషయం లబ్ధిదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు గత మార్చి 25వ తేదీన ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఆ విషయం ఇప్పటివరకు చాలా చోట్ల లబ్ధిదారులకు తెలియజేయకపోవడం సరైనది కాదని ఆ విషయం ఇకనైనా వెంటనే తెలియజేసి లబ్ధిదారులను గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. వచ్చే జూన్ ఒకటో తేదీన ప్రభుత్వ సెలవు అయినందున రేపే అనగా 31వ తేదీ శనివారం పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటరావు, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ చిన్నోడు, మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు,వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమారు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, మత్స్యశాఖ జేడీ నాగరాజు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి కార్మికులను వారి సొంత జిల్లాలకు సురక్షితంగా పంపించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన 9 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వెట్టి చాకిరి కార్మికులను వారి సొంత జిలాలకు సురక్షితంగా పంపించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు.తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి నాగర్ కర్నూల్, పెంట్లవల్లి మండలం, మల్లేశ్వరం గ్రామంలోని ఫిషింగ్ యూనిట్‌లో (09) మంది వెట్టిచాకిరి చేస్తున్న (బాండెడ్) కార్మికులను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించుట జరిగింది. కొల్లాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆ 9 మందిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, కృష్ణ, విజయనగరం, తూర్పు గోదావరి, విశాఖపట్నం, కడప, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలకు చెందినవారని తెలియపరుస్తూ ఆ (9) మంది కార్మికులకు మే 27, 2025న విడుదల సర్టిఫికెట్‌లను జారీ చేస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయమునకు తీసుకొనివచ్చి సురక్షితముగా అప్పగించారు. వారు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కలిశారు.తదుపరి జిల్లా కలెక్టర్ వారందరితో సంభాషించి, ప్రత్యేక చొరవ తీసుకొని ఆ (9) మంది కార్మికులను సురక్షితంగా వారి స్వంత జిల్లాలకు పంపించుటకు, వారి కుటుంబ సభ్యులకు అప్పగించుటకు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబుకు సూచనలు జారీ చేశారు.



కలెక్టర్ ఆదేశాల మేరకు వారు శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, విశాఖపట్నం, కడప, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాల కలెక్టర్ కార్యాలయముల అధికారులకు సురక్షితముగా అప్పగించుటకు కృష్ణాజిల్లా నుండి ప్రత్యేక సిబ్బందిని, పోలీసు సిబ్బందిని నియమించి సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయములకు సురక్షితముగా పంపించారు.


# అంకురార్పణతో ప్రారంభమైన పెద్ద రామాలయం దేవాలయ పునః ప్రతిష్ట ఏర్పాట్లు






**జగ్గయ్యపేట,మే 31,మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట పట్టణం చెరువు బజార్ లో శ్రీ సీతారామ స్వామి దేవాలయం (శ్రీ ధనశైల సీతారామ స్వామి,పెద్ద రామాలయం) పునః నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడం జరిగింది.ఈ నూతన దేవాలయ ప్రారంభ ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ కార్యక్రమాని ది:30/05/25 నుండి ది : 02/06/25 వరకు త్రయాహ్నిక ఏక కుండాత్మక శ్రీ భగవద్రామానుజ,శ్రీ శఠకోప,శ్రీ గోదా,శ్రీ సంతాన వేణుగోపాల స్వామి సహిత శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి జీర్ణోద్ధరణ ప్రయుక్త నూతన శిలామయ ఆలయ,యంత్ర, విగ్రహ,ధ్వజస్థంభ, గర్భాలయ విమానశిఖర కలశ ప్రతిష్ట మహా కుంభ సంప్రోక్షణ కార్యక్రమాని ప్రారంభించడం జరిగింది.ఈ మహోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు లో భాగంగా ఈ రోజు ప్రారంభ సందర్భంగా పురోహితుల మంత్రోచ్చారణ నడుమ శ్రీ సీతారామ లక్ష్మణల స్వామి అమ్మవార్లు, ఆలయ దేవతామూర్తుల విగ్రహాల ఆవాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ పర్యవేక్షణలోను,బలుసుపాడు స్వామిజీ శ్రీ గెంటెల వెంకటరమణ లు ముఖ్య అతిథులుగా పాల్గుంటారని దేవస్థానం ఈఓ హరి దుర్గా ప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్య అతిథులుకు,భక్తులకు శాసనసభ్యుల శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోదరులు శ్రీరాం ధనుంజయ, శ్రీరాం సాయి,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం బ్రదర్స్ వారి అనుచరులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య కళ్యాణం,గోదా కళ్యాణం,పరంపరోత్సవ శాశ్విత ధర్మకర్త తుమ్మేపల్లి నరేంద్ర, వారి సోదరులు,మాజీ ఆలయ చైర్మన్ తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు,పేరూరి వెంకటేశ్వర్లు, భక్త బృందం ఈ రోజు జరిగిన అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని ఆలయ ఈఓ హరి దుర్గా ప్రసాద్ తెలియజేశారు.

# వీరులపాడు మండల రేషన్ డీలర్స్, ఎన్డీయేకూటమి ప్రభుత్వంనకు కృతజ్ఞతలు



**వీరులపాడు, మే 30, మేజర్ న్యూస్:** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని వచ్చే నెల(జూన్) 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా చేయనుంది. ఈ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం అని వీరులపాడు డీలర్స్ ప్రెస్ మీట్ ద్వారా చెప్పారు. గతంలో ఎండీయూ వాహనం ఎప్పుడు వస్తుందో వెళుతుందో తెలియని దుస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉందని ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని రేషన్ డీలర్స్ స్పష్టం చేశారు. 65 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేశామని వారికి 1 నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ ఆదివారాల్లో కూడా పొందవచ్చని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ లో డీలర్ వివరాలు ఫోటోలతో సహా వస్తాయన్నారు. సరుకు ఎంత వచ్చింది. కార్డుదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు, రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.అదే విధంగా ఎన్డీయేకూటమి ప్రభుత్వంనకు వీరులపాడు మండలం రేషన్ డీలర్స్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా రేషన్ డీలర్స్ ప్రెసిడెంట్ దేవరకొండశ్రీను,, వీరులపాడు మండల డీలర్స్ పోల్గున్నారు

# వికసిత కృషి సంకల్ప అభియాన్ ద్వారా రైతులకు అవగాహన సదస్సు





**పామర్రు మే 30 మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ఆధ్వర్యంలో వ్యవ సాయ, అనుబంధ రంగాల సమన్వయంతో వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకం కింద అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పామర్రు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విక్షత కృషి సంకల్ప అభియాన్ పేరుతో రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికా రిణి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.డి.సుధారాణి మా ట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధిక మోతాదు లో రసాయన మందుల వినియో గించడం ద్వారా నేల కలుషితం అవుతుందని, భూసారాన్ని కాపాడుకోవడా నికి పచ్చరొట్ట ఎరువుల వినియోగం చేపట్టాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని రైతులకు వివరించారు. పురుగు మందుల వినియోగం తగ్గించుకుని అవశేష రహిత పంట ఉత్పత్తులను పొందాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను జిల్లా అధికారి మనోహరరావు, పామర్రు ఏడీఏ స్వర్ణలత రైతులకు తెలిపారు.

ఖరీఫ్ సాగుకు ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల పై నూతన వంగడాలు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై రైతులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి డ్రోన్ ఆవశ్యకతను తెలుపుతూ రైతులకు ఇఫ్కో, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడీఏ జ్యోతి రమణి, ఏడిఏ శ్రీనివాస్, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన శాస్త్రవేత్త డా. అనిత, శాస్త్రవేత్తలు రేవతి, శైలజ రాణి, మండల వ్యవసాయ అధికారిణిలు పద్మజ, శివ నాగరాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కౌతరంలో కిశోర బాలికలకు ఐసిడిఎస్ వేసవి శిక్షణ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, కౌతరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర బాలికా వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ. విజయ ఫ్లారెన్స్ ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు అంశాలపై కిశోర బాలికలకు సంపూర్ణ అవగాహన కలుగచేసారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి, ఎఎన్ఎమ్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన షాపుల తనిఖీ



**తిరువూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని విత్తన షాపులను శుక్రవారం వ్యవసాయ సహాయ సంచాలకులు జి. కెనడి, మండల వ్యవసాయ అధికారి పి.పద్మ తనిఖీలు నిర్వహించారు, స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు వెరిఫై చేసి, ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు లో విత్తన నిల్వ, అమ్మకపు ధర అప్డేట్ చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లుపై తప్పనిసరిగా పంట పేరు, రకం, విత్తన తరగతి, లాట్ నంబర్ అమ్మకపు ధర వివరాలు నమోదు చేసి రైతు సంతకం చేయించుకుని ఇవ్వాలని సూచించారు. గరిష్ట చిల్లర ధరకు మించి విక్రయాలు జరిపినట్లయితే సదరు డీలర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. రైతులందరూ విత్తనాలు కొనుగోలు చేసేటపుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని మాత్రమే కొనుగోలు చేయాలని, అలాగే బిల్లును సీజన్ పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి అని తెలియచేశారు.


## విత్తనాలు కొనేవారు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి విజయకుమార్**



**కంచికచర్ల మే 30 మేజర్ న్యూస్:** విత్తనాల దుకాణాలలో విత్తనాలు కొనే టప్పుడు కచ్చితంగా బిల్లులు తీసుకో వాలని వ్యవసాయ అధికారి సూచిం చారు. దుకాణదారులు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కంచికచర్ల లో ఉన్న విత్తనాల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికా రి శుక్రవారం తనిఖీ చేశారు.నకిలీ విత్తనాలు, అనధికారిక విత్తనాలు నిల్వ చేశారా అని పరిశీలించారు. స్టాకు రిజిస్టర్లు విత్తనాలు స్టాకు సక్రమంగా ఉన్నాయా లేవా పరిశీలించారు. స్టాకు రిజిస్టర్లో నిల్వ ఉన్న స్టాకు అన్ని సక్రమంగానే ఉన్నాయని తెలియ జేశారు. ప్రతిరోజు స్టాకు బోర్డు పెట్టాలని దుకాణదారులకు తెలిపారు.పత్తి, మొక్కజొన్న, పెసలు, కందులు, మినుములు ఇతర విత్తనాలు దుకాణాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు అధిక ధరలకు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలియజేశారు.

## బదిరులకు వినికిడి యంత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మే 31, మేజర్ న్యూస్:** జగ్గయ్య పేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివా సంలో జగ్గయ్యపేట నియో జకవర్గం, స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు వద్దె పూడి ఉమామహే శ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి కి చెందిన వెలగాల పూర్ణిమ, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సామినేని శంకర్ రావు లకు ఎమ్మెల్యే తాతయ్య చేతుల మీదుగా వినికిడి యంత్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.బదురిలకు వినికిడి యంత్రాలను పంపిణీ చేయడం మంచి సేవా కార్యక్రమమని అన్నారు.ఈ యంత్రాలను తీసుకు రావడానికి ప్రయత్నం చేసిన జగ్గయ్యపేట దివ్యాంగుల అధ్యక్షులు వద్దెపూడి ఉమామహేశ్వరరావుని శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య అభినందించారు.

## అత్యాచారాలు అరికట్టేందుకు
## కఠినంగా వ్యవహరించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అత్యాచారాలు అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇటీవల వైఎస్ఆర్ కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన హృదయ విదారకం అన్నారు. చట్టాల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించి, తప్పు చేస్తే చట్టం నుంచి తప్పించుకోవటం అసాధ్యం అనే స్థాయిలో చైతన్య పరిచినపుడే ఇలాంటి దారుణ ఘటనలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందన్నారు. యావత్ సమాజం తల దించుకునే అకృత్యానికి పాల్పడిన నరరూప మృగాళ్లను కఠినంగా శిక్షించటం ద్వారా నేరపూరిత ఆలోచనలు చేసే వారి వెన్నులో వణుకు పుట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి



**జగ్గయ్యపేట,మే 31,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామంలో సుమారుగా 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కాజ్ వేను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కల్వర్టు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఏడాది వరదలకు తీవ్రంగా దెబ్బ తినడంతో కాజ్వే నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో రహదారులు, వంతెనల అభివృద్ధికి నిధులు సమీకరణ చేస్తున్నామని త్వరలోనే పెండింగ్ పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకంచి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గరికపాడులో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025



**వత్సవాయి,మే 31,మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025 ప్రీ ఖరీఫ్ ప్రిపరేడ్నెస్‌లో భాగంగా రెండవ రోజు భీమవరం గ్రామంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ కే లక్ష్మీ కళ, ఐ సి ఏ ఆర్ నిర్మా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజప్ప జె జె,జగ్గయ్యపేట ఏడిఏ భవాని, జగ్గయ్యపేట డివిజన్ హెచ్.ఓ వర్ధిని, పశుసంవర్ధక డిపార్ట్మెంట్ వారు, గ్రామ సర్పంచ్ మాధురి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది అరవింద్, స్వప్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ డి ఏ భవాని వివిధ జాతీయ, రాష్ట్ర పథకాలను రైతులకు వివరించారు. అలాగే రైతుల సమస్యలకు తగు పరిష్కారాలు చెప్పారు. వర్ధిని ఉద్యాన పంటలో ముఖ్యంగా మైక్రోఇరిగేషన్ పథకం, ఉద్యాన పంటలలో సబ్సిడీలను వివరించారు.పశువైద్య విభాగం వారు సీజనల్ వ్యాధులు వాటి నివారణ చర్యలను వివరించారు. భీమవరం గ్రామంలో ముఖ్య సమస్యలైనా మిరపలో తెగులు అలాగే ప్రత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు రైతులకు సూచనలు ఇచ్చారు.

## కిశోర బాలికలకు ఆర్థిక అంశాల పొదుపుపై అవగాహన



**పమిడిముక్కల మే 30 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కృష్ణాపురం సెక్టార్ పాత హరిజనవాడ అంగన్ వాడి కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అంశాల పొదుపు నిర్వహణ గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత, వివిధ సమస్యలను ఎదుర్కోవడం తదితర అంశాలపై ఐసిడిఎస్ సూపర్ వైజర్ మన్నే ఝాన్సీ రాణి అవగాహన కల్పించారు. అలాగే మండల సంరక్షణ కార్యదర్శి శ్రీ దేవి రక్తహీనత సమస్యలను ఎదుర్కోవడం వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ జె. ప్రశాంతి, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా చేసిన మొక్కజొన్న రైతులు

**రెడ్డిగూడెం, మే 30, మేజర్ న్యూస్ :** నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన కౌలురైతులతో ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలంలోని ఓబులాపురం,నరుకుల్లపాడు,తోలుకోడు కౌలు రైతులతో రెడ్డిగూడెం రైతు భరోసా కేంద్రం వద్ద అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి హరినాథ్ నాయకత్వం లో డి పుల్లారావు తో కలిసి రెడ్డిగూడెం రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా చేయడం జరిగింది. బేర్ కంపెనీ, కారంటెక్, శ్రీకార్ సి 19, కంపెనీలకుచెందిన విత్తనాలను పురుగు మందులు ఐదు రకాలు ఉచితంగా ఇస్తామంటూ ఎకరానికి దిగుబడి మూడు నుండి నాలుగు టన్నుల వరకు వస్తుందని రాకుంటే 80,000, 90,000 చెల్లిస్తామని వ్యాపారస్తులు నమ్మ బలికి మోసం చేశారని డి హరినాథ్ విమర్శించారు. వారి మాటలు నమ్మి రైతాంగం ఎకరానికి కౌలు 15,000 నుండి 20,000 వరకు చెల్లించి కుటుంబం అంతా కష్టపడి పంట చేతికొచ్చేసరికి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన వైనం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఓబులాపురం తోలుకోడు, నరుకుల్లపాడు పలు గ్రామాల రైతులకుఎకరానికి కనీసం దిగుబడి ఒక టన్నుకూడా రాని పరిస్థితి ఎదురైందని హరినాథ్ తెలిపారు. దీనికి ప్రధానంగా చిన్న పల్లి గ్రామానికి చెందిన విత్తన డీలర్ కిలారి మన్మధరావు, బల్లిగూడెం గ్రామానికి చెందిన కరెంట్ టెక్ విత్తన డీలర్



నక్క శ్రీనివాసరావు, కాలంగి శ్రీను అను వ్యాపారులు గుమాస్తాల ద్వారా కోటి, రేపూడి శివ, ప్రసాదు, గోపి, మరిది సురేష్ అనువారి ద్వారా గ్రామాల్లో సప్లై చేసిన పొలాల్లోని పంటలను పర్యవేక్షకులుగా పెట్టుకున్నారు. పంట దిగుబడి రానందునఎకరానికి 80,000 ఇవ్వకుండావారిని మోసం చేస్తున్నారు.రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళన చేపడ తామని హరినాథ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ నాయకులు భూతం మారయ్య, ముచ్చాల కోటయ్య, పొరళ్ళ వెంకటేశ్వరావు, రామారావు రామయ్య, గొల్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు సమర్పించిన బియ్యం, అపరాలకు వేలంపాట



**పామర్రు మే 30 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉంద్రపూడి – పోలవరం అడ్డ రోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో భక్తులు సమర్పించిన ధాన్యం, బియ్యం, అపరాలకు బహిరంగవేలం నిర్వహించారు. విజయవాడ కొత్తపేట శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్.వి.సుబ్బారావు ప్రత్యేక అధికారిగా నియమితులై ఈ వేలంపాటలను నిర్వహించారు. కాగా ధాన్యం పాటకు ఎవరు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. బియ్యం, అపరాలకు యధావిధిగా వేలంపాట సాగింది. ఇందులో బియ్యానికి సంబంధించి గత ఏడాది కిలో 21 రూపాయలకు పాడుకోగా ఈ ఏడాది 33 రూపాయలకు పాటదారులు పాడారు. అలాగే అపరాలు(మినుములు)కు సంబంధించి గత ఏడాది పాట కిలో 50 రూపాయలు కాగా ఈ ఏడాది 58 రూపాయలకు పాటదారులు పాడుకున్నారు. ధాన్యంనకు సంబంధించి మరోసారి బహిరంగవేలం పాట వేయనున్నట్లు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి. ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటదారులతో పాటు ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు మట్టా వెంకటేశ్వరరావు, దాడి పవన్ కుమార్, కూనపరెడ్డి సుబ్బారావు, ఈడే గంటేశ్వరరావు తదితరుల సమక్షంలో వేలంపాట నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి ప్రసాదరావు తెలిపారు.

## లింగాల కాజ్ వే పనులను పరిశీలించిన
## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**వత్సవాయి,మే 31,మేజర్ న్యూస్:** లింగాల బ్రిడ్జి 2 కోట్ల రూపాయల నిధులతో మరమ్మత్తులు జరుగుతున్న వత్సవాయి మండలం, లింగాల కాజ్ వే పనులను శుక్రవారంఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. ఎమ్మెల్యే స్వయంగా పనుల పురోగతి తీరును, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన ముగిసేలా అవసరమైన చర్యలు తీసుకొని పనులు పూర్తి చేసి సకాలంలో రాకపోకలు జరిగేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే తాతయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహన్రావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు,చిట్టూరి రమేష్ నెల్లూరి శ్రీను, చెన్న బాలకృష్ణ, నర్సనేని శ్రీను, గుత్త భద్రయ్య, ముత్తినేని అశోక్, మార్నపూడి వంశీ, దోగుపర్తి బాబు, శశి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సార్వకు అనువైన వరి రకాలు ఎంచుకోండి
### వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్. వెంకటలక్ష్మి

**మొవ్వ ( మే 30) మేజర్ న్యూస్:** సార్వసాగులో అనువైన వరి రకాలు ఎంచుకోవాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్. ఎం వెంకటలక్ష్మి రైతులకు సూచించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పిలుపుమేరకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొవ్వ శ్రీ క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అబి యాన్ కార్యక్రమంలో భాగంగా ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. వెంకటలక్ష్మి (సస్య పోషణ) మాట్లాడుతూ సార్వ పంటకు రైతులు అనువైన వరి రకాలు ఎంచుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యవంతమైన వరి నారు పెంచడానికి వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను తీసుకోవాలన్నారు. ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, సస్య రక్షణ యాజమాన్యం, భూసార పరీక్షలు ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అని డాక్టర్ వెంకటలక్ష్మి రైతులకు వివరించారు. డాక్టర్ బి కళ్యాణ బాబు మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పెదవేగి ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వివరించారు. మొవ్వ ఏడిఏ శ్యామల డిపిఎం రాంబాబు ఏ ఒ. కె. శివప్రసాద్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం
## విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే కైలే



**పామర్రు మే 30 మేజర్ న్యూస్ :** జగనన్న పిలుపుమేరకు జూన్ 04 న నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజల్ని మోసం చేసిన "కూటమి ప్రభుత్వ విధానాలను" ఎండకట్టాలని కోరారు. పామర్రు తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో వైసిపి శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ అసమర్థతపై ప్రజా వ్యతిరేకతను ప్రతిధ్వనించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి, గెలిచాక పథకాలు ఇవ్వకుండా మోసం చేసిన "కూటమి ప్రభుత్వ" దగాకోరుతనానికి నిరసనగా జూన్ 4 వ తేదీన పామర్రు తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కైలే అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**నందిగామ, మే 30, మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరదబోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో నందిగామ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించినారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరించిన తెనాలి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన పోలీసులే బజారు రౌడీల ప్రవర్తించి అడ్వకేట్ జాన్ విక్టర్‌ను, కరీముల్లా, రాకేష్ అనువారుల పై ఘోరముగా, దారుణంగా కనికరం లేకుండా కొట్టిన పోలీసులు పై కఠిన చర్యలు తీసుకోవాలని, అటువంటివారు పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ లాంటివారని, అమానుషంగా కొట్టిన పోలీసులను సస్పెండ్ చేసి వారిపై కూడా కేసు నమోదు చేయాలని, బాధితులకు రక్షణ కల్పించి, వారికి రాష్ట్ర ప్రభుత్వ తక్షణ సహాయం అందించాలని, బాధితులు నిజంగా తప్పు చేసి ఉంటే చట్టపరంగా కోర్టులో ప్రవేశపెట్టి ఉంటే బాగుండేదని, సమాజంలో పోలీసు వ్యవస్థ అంటే ఎంతో ఉన్నతమైన వ్యవస్థని, అటువంటి వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం లేకుండా చేస్తున్న ఇటువంటి పోలీసులు వలన పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఉప్పులూరి డేవిడ్ రాజ్, మాజీ బార్ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దర్శి అర్జున్, దాదా హుస్సేన్, పాల్ ప్రసాద్ బాబు, వేల్పుల స్వామి, అప్పాజీ, ఫణి కుమార్, వేల్పులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి 'యోగా' సోపానం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యోగా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రథమ సోపానమని యోగా శరీరం, మనస్సు, ఆత్మను సమతుల్యం చేసే ప్రాచీన భారతీయ శాస్త్రం అని కృష్ణా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి కే ఝాన్సీ లక్ష్మి అన్నారు. వీరి ఆధ్వర్యంలో శుక్రవారం 45వ డివిజన్లో యోగాపై విస్తృత అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమంలో 45వ డివిజన్ ఇంచార్జి పివి ఫణి కుమార్ నేతృత్వంలో డివిజన్ ప్రజలను ఆకట్టుకునే విధంగా ర్యాలీ సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి, కే ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ యోగ అనేది శారీరక ఆసనాలు, ధ్యానాల సమ్మేళనం అన్నారు. ఆసనాలు శరీరాన్ని దృఢంగా ఉంచుతాయన్నారు. శ్వాస నియంత్రణ ద్వారా శక్తిని నియంత్రించవచ్చన్నారు. ధ్యానం మానసిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. యోగా ప్రతినిత్యం చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడి ఒత్తిడి తగ్గుతుందని, శ్వాస సమస్యలు, నిద్రలేమి, అధిక రక్తపోటు వంటి సమస్యలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ జూన్ 21న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లక్షలాదిగా ప్రజలతో పాల్గొని




యోగా విశిష్టతను తెలియజేస్తారన్నారు. సకల రోగాలను నయం చేసే ఏకైక రాచ మార్గం యోగానే అన్నారు. యోగా పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, టిడిపి నాయకులు నాగేంద్రరావు, శ్రీనివాస్, కొత్త గుండు రమేష్, యోగా మాస్టర్లు చింతయ్య, శాస్త్రి, సచివాలయ అడ్మిన్, షేక్ అల్లా బక్షు, సిబ్బంది మానస, గంగాభవాని, రామాంజనేయులు,రామశేఖర్, రత్నం, పోతురాజు, అంజనా దేవి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయవాడలో త్వరలో టెన్నిస్ బాల్ క్రికెట్ అకాడమీ

**ఎపి టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.ప్రసాద్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడలో త్వరలో టెన్నిస్ బాల్ క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని ఎపి టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.ప్రసాద్ తెలిపారు. విజయవాడలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆర్.డి.ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా న్యాయవాది మార్గాని సూర్య భాస్కర్, ఎపి ఎమ్ ఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు తో పాటు పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎపి టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.డి.ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో యువ క్రికెటర్లను వెలికితీసేందుకు టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎపి నుంచి చాలా మంది క్రికెటర్లు ఇప్పటికే వివిధ రంగాలలో ఉద్యోగవకాశకాలు పొందారన్నారు. ప్రధానంగా టెన్నిస్ బాల్ క్రికెట్ అకాడమీలు ప్రతి జిల్లాలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కూడా టెన్నిస్ బాల్ క్రికెట్ ను మరింత ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఇండియా టీంకు మన ఎపి నుంచే మరింత మంది క్రికెటర్లు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ బాల్ క్రికెటర్లతో పాటు పలువురు క్రీడా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఒకే కాన్పులో కవల పిల్లలు సాధారణ జననం



**నందిగామ, మే 30, మేజర్ న్యూస్:** పట్టణంలో గల ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో బుధవారం రోజున చందర్లపాడు మండలం కోనాయ పాలెం గ్రామానికి చెందిన కంభంపాటి భవాని భర్త కంభంపాటి కిషోర్ దంపతులకు ఒకే కాన్పు లో ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్. పుట్టినరోజున ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారని అయినా కూడా మా వైద్య బృందం ఎంతో చక్కగా వైద్య సేవలు అందించారని వైద్య బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా నేను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే ఏరియా వైద్యశాలలో నిరుపేదల దంపతులకు సాదారణ జననంతో కవల పిల్లలు జన్మించటం, వారికి నేనే కొంత ఆర్థిక సహాయం చేశానని అన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గతం కన్నా మిన్నగా వైద్యశాలలో సాధారణమైన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించే విషయంలో ఎన్నో మార్పులు చేర్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్టీఆర్. జయంతి రోజున మగ కవల పిల్లలు జన్మించటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్. సత్యనారాయణ, సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్.సీతారావమ్మ, డాక్టర్. మాధవి లత, డాక్టర్ శిరీష, హెడ్ నర్స్ సునీత, నర్సులు స్వప్న, జోత్స్న, తనూజ, తదితరులు పాల్గొన్నారు.





## రక్తదానంతో మరొక ప్రాణాన్ని కాపాడవచ్చు

**పెడన, మేజర్ న్యూస్ :** ఒక వ్యక్తి తన రక్తాన్ని దానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న మరొక వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చు అని,రక్తాన్ని తయారుచేయడం ఏ శాస్త్రవేత్త వల్ల ఇప్పటివరకు కాలేదని కేవలం భగవంతుడు ఇచ్చిన మానవ శరీరం నుండి రక్తాన్ని సేకరించడం జరుగుతుందని ఇన్చార్జి తాసిల్దార్ కునపు రెడ్డి అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రక్తదాత ప్రాణదాత అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ నిర్వహణపై సీఐ పలు సూచనలు



**నందిగామ, మే 30, మేజర్ న్యూస్:** బక్రీదు పండుగ రోజున ముస్లిం సోదరులు ఇతర మతాల ను గౌరవిస్తూ తమ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సిఐ వైవిఎల్ నాయుడు కోరారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముందుగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇతర మతాల గౌరవాన్ని కూడా కాపాడుతూ తమ పండుగను నిర్వహించుకోవాలని కోరారు హిందూ మతానికి దైవంగా భావించే గోవులను వధించ కుండా తమ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు ప్రభుత్వ ఖాజీ సయ్యద్ ఖలీల్ అహ్మద్ రజ్వీ, మసీదుల ముత్తవలిలు మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ కమాలుద్దీన్, షేక్ రహీం, మత గురువు షాదిక్ రజా, ముస్లిం మత పెద్దలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులను తక్షణమే విరమించుకోవాలి



**కోడూరు మే 30 మేజర్ న్యూస్ :** కోడూరు మండల రైతులకు సిస్తు కట్టాలని రెవెన్యూ వారు ఇస్తున్న నోటీసులను వెంటనే విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నేత ఆవల బసవయ్య డిమాండ్ చేశారు. గత నాలుగు, ఐదు సం.లుగా శిస్తు కట్టించుకోవాలని రైతులు రెవెన్యూ అధికారుల వెంట పడినప్పటికీ వారు పట్టించుకోలేదని, నేడు రైతులపై అదనపు భారాన్ని మోపుతూ సిస్తు వెంటనే చెల్లించాలని రెవెన్యూ వారు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. రైతుల వద్ద అదనపు సిస్తు వసూలు చేయరాదని, ఈ సంవత్సరానికి ఎంత నగదు కట్టాలో అది మాత్రమే కట్టించుకోవాలని కోరారు.

## అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు బండి రామకృష్ణ.... జాలూరి గౌరీ శంకర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** హోటల్ కార్మికుని దశ నుంచి ప్రజలకు సేవ చేసే నాయకుడిగా ఎదిగి రావడం ఎంతో గొప్ప విషయం అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ ప్రముఖ కవి జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. జీవితంలో అత్యంత కిందిస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పదవిని పొందటం ఆయన కృషికి నిదర్శనమని అభినందించారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో శుక్రవారం నాడు బండి రామకృష్ణను హోటల్లో జనం మధ్య తన మిత్రుడు బండి రామకృష్ణను జూలూరు సన్మానించారు. బతుకు బండి లాగుతూ వచ్చిన వ్యక్తి సామాజిక వికాసంతో ప్రజా సేవకుడు కావడం ఆయన స్వయంకృషికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం.డి. ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మీరు పాల్గొనవచ్చు







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** జూన్ 21 2025 విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనవచ్చునని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అందుకు ఇంటర్నేషనల్ యోగ డే సర్వేలో పాల్గొని ప్రజల సమతాన్ని తెలుపవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూన్ 21, 2025న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు ఇంటర్నేషనల్ యోగ డే పార్టిసిపెంట్ సర్వేలో పాల్గొని వారు తమ సమతాన్ని తెలుపవచ్చు అని తెలిపారు. సచివాలయం సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు ఇంటర్నేషనల్ యోగ దినోత్సవంలో మీకు పాల్గొనేందుకు ఆసక్తి ఉందా లేదా అనే ప్రశ్నతో చేస్తున్న సర్వేలో ప్రజలు పాల్గొని, ఆసక్తి ఉన్నవారు తెలిపి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కమిషనర్ తెలిపారు. ప్రజల వద్దకు వచ్చిన సచివాలయం సిబ్బందికి ఓటీపీ తెలిపి వారు ఈ సర్వేలో సహకరించవలసిందిగా కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 వార్డులలో ప్రతి వార్డులో యోగాంధ్ర కార్యక్రమాలను దిగ్విజయం చేసేందుకు ప్రజలు, సిబ్బంది పాల్గొని తమ ఆరోగ్యం పట్ల ముందడుగు వేస్తూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగాన్ని చేస్తున్నారని తెలిపారు.

## డ్రైన్లపూడిక తీత పనులు ప్రారంభం



**గన్నవరం, మే 30, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలో డ్రైనేజీల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. వర్షాకాలం ప్రారంభం కావటంతో గ్రామాల్లోని డ్రైనేజీల పూడిక తీసి శుభ్రం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ నిధులతో గన్నవరంలో డ్రైనేజీ పనులను ఈ నెల రెండో వారంలో పాటి దిబ్బల వద్ద ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. వివిధ కారణలతో ఈ పనుల్లో జాప్యం జరుగ్గా ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళింది. వెంటనే స్పందించిన యార్లగడ్డ డ్రైనేజీ పనుల్లో జాప్యం జరగటంపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన ఆయన తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీ ఈఓ ని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచి జాతీయ రహదారి వెంప టి డ్రైనేజీల్లో సిల్టు తీసి శుభ్రం చేసే పనిని గ్రామపంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికను చేపట్టారు. గన్నవరంలోని ప్రధాన డ్రైన్ లతోపాటు అంతర్గత రహదారుల్లోని డ్రైనేజీలలో పూడిక తీసి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలిపారు.



## పునః ఏర్పాటు చేసిన అమ్మవారి తిలక ధారణ

సూర్య ఎఫెక్ట్

**పెనుగంచిప్రోలు, మే 31, మేజర్ న్యూస్:** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో గత రెండు రోజుల క్రితం ఆలయ అధికా రులు అమ్మవారి తిలక ధారణచేచే కార్యక్రమాన్ని తొలగించడం జరిగింది. ఆ సంఘటనను నేటి సూర్య దిన పత్రికలో ప్రచురించగా దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ ఈవో స్పందించి పునః ఏర్పాటు చేయటం అభినందనీయం. భక్తుల మనోభావాలను గౌరవించి మరలా అమ్మవారి తిలక ధారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై వివిధ ధార్మిక సంస్థలు, భక్తులు, ప్రజలు ఆలయ అధికారులను అభినందించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఏ కార్యక్రమాలను ఆలయంలో చేయరాదని భక్తుల మరొకసారి ఆలయ ఈవోను కోరారు.

# ఘంటసాల ఏఎంసీ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం, ఏఎంసీ ప్రమాణ స్వీకార కార్యక్రమ సన్నాహాలపై చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ రెండో తేదీ సోమవారం ఉదయం పది గంటలకు కొడాలి మార్కెట్ యార్డ్ కార్యాలయం లో ఘంటసాల ఏఎంసీ తోట కనకదుర్గ, పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని మండలాల నుంచి కూటమి పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చేలా శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఘంటసాల మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, కోన రాజశేఖర్, టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కోట రాంబాబు, బొందలపాటి వీరబాబు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు (చినబాబు), ఏఎంసీ చైర్ పర్సన్ తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, సర్పంచులు ముప్పనేని రవిప్రసాద్, అంకం మారుతీరావు, ఎంపీటీసీలు బొప్పన భాను, సిద్ధినేని కుమార్ రాజా, సనకా వెంకట రాజేష్ బాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, చెన్నగిరి సత్యనారాయణ, అన్నపరెడ్డి వెంకటస్వామి, సిద్ధినేని అశోక్ నాయుడు, ఉల్లి శేషగిరి, అడపా రాంబాబు, యర్రంశెట్టి దామోదర్, సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాసరావు, బండ్రెడ్డి మల్లికార్జున్, బండ్రెడ్డి హరి, రేపల్లె రవీంద్ర, అరజా కిరణ్ కాంత్, తోట రాజశేఖర్, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, కమ్మిలి సాయి భార్గవ్, మడమల రంజిత్, ఉరిమి మణికాంత్, చెన్ను శివాజీ, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), పూతబోయిన కరుణ కుమార్, బాదర్ల లోలాక్షుడు, కామిశెట్టి శ్రీనివాస్, అరజా రాధిక, నల్లమోతు వీరయ్య, గుడివాక రామాంజనేయులు, కోనేరు శ్రీనివాసరావు, కమతం నరేష్, బచ్చు వెంకటేష్, యలవర్తి చిన్నా, గరికపాటి శ్రీనివాసరావు, కోసూరు నాగమల్లేశ్వరరావు, యర్రంశెట్టి సునీల్, కోసూరు నాగమల్లేశ్వర రావు (గుండురావు), మత్తి వంశీకృష్ణ, కోసూరు రామాంజనేయులు, మెరకనపల్లి నరేష్, కూరేటి రాఘవ, ఏఎంసీ డైరెక్టర్లు అంకాని మహేంద్ర, చుండూరు రామ కోటేశ్వరరావు, గుత్తి ధనలక్ష్మి, జంజనం కోటేశ్వరమ్మ, కొక్కిలిగడ్డ సరళ కుమార్, కోలపల్లి శ్రీవర్ష, కొమరగిరి నాగిని, కుక్కల కృష్ణకుమారి, ఎం.ప్రసాద్, షేక్ ఇబ్రహీం, సూదాని నందగోపాల్, పెద్దసంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుండి రేషన్ షాపులవద్దే సరుకుల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** జూన్ 1వ తేదీ నుంచి రేషన్ డిపోల వద్ద రేషన్ పంపిణీ చేయనున్నట్లు గుడ్లవల్లేరు తహశీల్దార్ బి.లోకరాజు తెలిపారు. మండలంలోని అన్ని రేషన్ షాపుల వద్ద డీలర్లు అందించే సరుకులను రేషన్ కార్డు దారులు పొందుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో యిప్పటికే డీలర్ షాపులవద్ద సరుకులను అందుబాటులో వుంచామని తహశీల్దార్ తెలిపారు. ఆర్ఐ జి.హనుమంతరావు పాల్గొన్నారు.

## జూన్ 1 నుండి రేషన్ దుకాణాల్లో సరుకులు తీసుకోండి



**పమిడిముక్కల మే 30 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమం రద్దయినందున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పొందాలని తహసిల్దార్ కె.నవీన్ కుమార్ కోరారు. మండలంలో ఉన్న 41 రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులు బియ్యం, ఇతర సరుకులను జూన్ 1వ తేదీ నుండి పొందవలసిందిగా ఆయన కోరారు. రేషన్ దుకాణాలు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12:00 గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8:00 వరకు 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు పనిచేస్తాయని, ఇకనుండి ప్రతినెల ఆ సమయాలలో రేషన్ దుకాణాల నుండి వినియోగదారులు సరుకులు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రేషన్ షాపుల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిమండలంలోని అన్ని గ్రామాల రేషన్ షాపుల వద్ద రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం వచ్చేనెల జూన్ 1వ తేదీ నుండి పంపిణీ చేయబడుతుందని చల్లపల్లి మండల తాసిల్దార్ వనజాక్షి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని తాసిల్దార్ తెలిపారు. అలాగే 65 సంవత్సరములు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యాభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపులు వారీగా అందజేశారని వీరికి నెలలో 1వ తేదీ నుండి 5వ తేదీలోగా రేషన్ షాప్ డీలరు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని, ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొందవచ్చని తాసిల్దార్ ద్రోణవల్లి వనజాక్షి తెలియజేశారు. జూన్ 1వ తేదీన పండగ వాతావరణం లో మండలంలోని రేషన్ షాపుల వద్ద రేషన్ బియ్యం, సరుకులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## రేషన్ దుకాణం వద్దే సరుకులు పంపిణీ

**కృత్తివెన్ను మే 30 మేజర్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ సరుకులను రేషన్ దుకాణాల వద్ద మాత్రమే అందజేయడం జరుగుతుందని కృత్తివెన్ను తాహసిల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. జూన్ మొదటి తారీకు నుండి రేషన్ సరుకులు రేషన్ డీలర్ వద్ద మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు.గతంలో వాహనాల ద్వారా రేషన్ సరుకులు అందజేయటం జరిగేదని ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ డీలర్ వద్దకే వెళ్లి సరుకులు తీసుకోవాలని సూచించారు. అయితే వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ డీలర్ సరుకులు తీసుకువచ్చి అందజేస్తారని వివరించారు. ప్రతినెల మొదటి తారీకు నుండి 15వ తారీకు వరకు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి 12 వరకు అలాగే మధ్యాహ్నం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు గమనించి మొదటి తారీకు నుండి రేషన్ సరుకులు డీలర్ వద్దకు వెళ్లి తీసుకోవాలని తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999